నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: యువ కార్మిక నాయకులు నైపుణ్యాన్ని పెంపొందించుకుని కార్మిక సమస్యల పై పోరాటం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న కార్మికులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 29 కేంద్ర కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమలులోకి తీసుకువచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని దోపిడీ చేస్తూ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని ఆరోపించారు. కార్మిక హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య, పి. మధు, జె. మల్లికార్జున్, శ్రీకాంత్, యాటల సోమన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్ స్ఫూర్తిని కొనసాగిద్దాం

ముషీరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధనలో మిలియన్ మార్చ్ కార్యక్రమానికి ప్రత్యేక స్థానం ఉందని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.గోవర్ధన్ అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తెలంగాణ ప్రజల ప్రజాస్వామిక హక్కుగా భావించిన మలిదశ ఉద్యమం విజయ తీరాలకు చేరడంలో మిలియన్ మార్చ్‌ది ప్రధాన ఘట్టం అన్నారు. సీమాంధ్ర దోపిడి దారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించడంతో పాటు ఆనాటి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచిందన్నారు. ఎక్కడ దోపిడీ పీడన, వివక్షత, అణచివేత, అన్యాయం, క్రూర నియంతృత్వం ఉంటుందో, అక్కడ ప్రజా తిరుగుబాటు ఉంటుందని నిరూపించిన మిలియన్ మార్చ్ పాలకులకు నిరంతరం హెచ్చరిక లాంటిదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాలుగు కోట్ల ప్రజానీకానికి అనునిత్యం స్ఫూర్తిని నింపే, అమరుల త్యాగాల్ని గొప్పగా గానం చేసిన మిలియన్ మార్చ్ ప్రజానీకానికి సదా స్మరణీయమన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో ఐలు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లలపై జరుగుతున్న అకృత్యాలపై ప్రత్యేకంగా ఫోక్సో చట్టం ఉందని దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ఇంటిలో ప్రతి అంశంపై నిర్ణయ అధికారం తీసుకునే హక్కు భార్యకు ఉంటుందనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు.దేనికి మహిళలు భయపడాల్సిన అవసరం లేదని వారికి ఎన్నో రకాల చట్టాలు ఉన్నాయని, అలాంటి వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐలు జాతీయ మహిళా కన్వీనర్ సిహెచ్ శైలజ, కో కన్వీనర్ వనజ, ఐలు రాష్ట్ర కార్యదర్శి పార్థసారధి, మద్రాస్ హైకోర్టు న్యాయవాది చమికిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'ఒక్క బీసీ హాస్టల్‌కు సొంత భవనం లేదు'

కవాడిగూడ: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను అమ్మకుండా ఆ స్థలాల్లో ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రాజమకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ వర్కింగ్ ప్రసిడెంట్ నీలావెంకటేష్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... హాస్టల్స్ నిర్వహణ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని మార్చుకోవాలన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 హాస్టల్స్ నిర్వహిస్తే ఒక్క హాస్టల్‌కు కూడా సొంత భవనం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రూ.4వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లపల్లి అంజి, నందగోపాల్, మణికంఠ, అనంతయ్య, మల్లేష్ తోపాటు వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



కవాడిగూడ: దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్యాంక్‌బండ్‌పై గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని గాంధీ మార్చురీకి తరలించారు. దోమలగూడ ఎస్సై నిరంజన్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆదివారం స్థానికులు ట్యాంక్‌బండ్‌పై గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నట్లు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుని వివరాలు తెలిసిన వారు 8712661524 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

జవహర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్లను సన్మానిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని



కాచిగూడలోని మున్నూరుకాపు భవన్‌లో జరిగిన వేడుకల్లో బీజేపీ నేతలు సంజయ్ ఘంతే, శ్రీధర్ లోఖండే తదితరులు



సుందరయ్యపార్కులో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షురాలు కృష్ణకుమారిని సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు



నల్లకుంటలో విజితారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు కట్టెల సుభాష్, హరినాథ్‌రెడ్డి



మహిళల త్యాగం మహోన్నతమైంది



కాచిగూడ మున్నూరుకాపు భవన్‌లో కళాకారులను అభినందిస్తున్న మహిళా ప్రతినిధులు

కాచిగూడ: కుటుంబ వ్యవస్థను ముందుకు నడపడంలో మహిళల త్యాగం మహోన్నతమైందని బీజేపీ రాష్ట్ర మహిళా నేత, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి భార్య జి.కావ్యా కిషన్‌రెడ్డి అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నింబోలిఅడ్డలో జీహెచ్‌ఎంసీ మహిళా సిబ్బందికి ఆమె చీరలను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, నర్సులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

◆ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ సంపదను సృష్టించడంలో మహిళల పాత్ర గొప్పదన్నారు. ఎన్నో కష్టాలను అధిగమిస్తూ పురుషుడితో సమానంగా నేటి సమాజంలో మహిళ పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని అన్నారు. మహిళలు ఐక్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని సూచించారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు, కన్నె రమేష్ యదవ్, సి.నందకిషోర్ యాదవ్, సుభాష్ పటేల్, బల్వీర్, శ్యామ్‌రాజ్, కృష్ణ, మధుయాదవ్, యశ్వంత్, బి.భీమ్‌రాజ్, ఎస్.రవియాదవ్, జ్యోతి, లావణ్య, శాంతాబాయి, సారిక, వరలక్ష్మి, తారా, కీర్తి, సునిత, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల సేవలు అభినందనీయం

◆ చిక్కడపల్లి: అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్ అరుంధతి నగర్, సబర్మతినగర్, వీవీగిరినగర్ అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు నర్సమ్మ, సబిత, కౌసర్ బేగంలతో పాటు ఆయాలను కార్పొరేటర్ శాలువలతో సన్మానించి అభినందించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. మహిళ విజయాలను గౌరవించడానికి లింగ సమానత్వం గురించి అవగాహన కల్పించడానికే ఈ మహిళా దినోత్సవమని అన్నారు. ఈ కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యం ఏర్పాడిన తనకు చెప్పాలని వెంటనే పరిష్కరించేందుకు తను కృషి చేస్తానని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా నేతలు విజయలక్ష్మి, మంగమ్మ, సంధ్యారాణి, స్వప్న, సంయుక్తరాణి, పూర్ణ, కృష్ణవేణి పాల్గొన్నారు.



కాచిగూడలో జీహెచ్‌ఎంసీ మహిళా సిబ్బందికి చీరలను పంపిణీ చేస్తున్న కావ్యా కిషన్‌రెడ్డి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

◆ కాచిగూడ: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టుబోర్డు చైర్మన్ ప్రొఫెసర్ మ్యాడం వెంకట్‌రావు అన్నారు. రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ మహిళా విభాగం అధ్వర్యంలో ఆదివారం కాచిగూడలోని మున్నూరుకాపు భవన్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. నేటి తరం మహిళలు ఎవరి మీద ఆధారపడి జీవించాల్సిన పరిస్థితులు లేవని అన్నారు. స్వశక్తి మీద స్వయం కృషితో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చామకూర సుజాత, ప్రధానకార్యదర్శి నందిగామ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే..

◆ సుందరయ్యవిజ్ఞానకేంద్రం: దేశంలో మహిళలు అన్నిరంగాలలో రాణిస్తున్నారని వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షురాలు ఎస్.కృష్ణకుమారి అన్నారు. ఆదివారం సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. మహిళలకు పూర్తి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దేవి, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పీవీ నిరంజన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. మనోహర్‌రెడ్డి, ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు వి.నాగభూషణం, డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.లింగప్రకాష్, ఎం.విజయలక్ష్మి, కల్యాణ్ నాయక్, ఎం.దశరథ్, ఎస్.రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘ సేవకులకు సన్మానం..

◆ నల్లకుంట: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నల్లకుంటలో పలువురు మహిళా సంఘ సేవకులను సన్మానించారు. ప్రమాదాల్లో గాయపడే వీధి కుక్కలకు ఆహారం అందించడంతో పాటు వైద్య సేవలు అందిస్తున్నందుకు రెడ్డి జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ మహిళా విభాగం అధ్యక్షురాలు దేవిరెడ్డి విజితారెడ్డి తదితరులను శాలువాతో సన్మానించారు. అనంతరం అందరు కలిసి సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ విభాగం వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, సీనియర్ నాయకులు ఎస్. హరినాథ్ రెడ్డి, సీహెచ్. మురళీకృష్ణ, ఎడ్ల నరేందర్ రెడ్డి, భూదాన్ సాగర్ రెడ్డి, జీఎం రెడ్డి, బొమ్మిడి శ్రవణ్, డీడీ శరత్, రామ్మోహన్ రావు, మధుసూదన్ రెడ్డి, మధు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎంసీఏలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

◆ కాచిగూడ: తెలంగాణ భావ్‌సార్ క్షత్రియ రంగేజ్ మహిళా పరిషత్ ఆధ్వర్యంలో నారాయణగూడ వైఎంసీఏలో మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు సంజయ్ ఘంతే, శ్రీధర్ లోఖండే పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పరిషత్ రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి సూత్రవే,ప్రధానకార్యదర్శి సంగీత పాటలయ్, కవిత బసుత్కేర్, పర్జీత సూత్రవే, సంగీత ఘంతే, రంజనా పాటలయ్, భార్గవి కటరే తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగ మహిళలను సత్కరిస్తున్న కార్పొరేటర్ పావని, మాజీ డీఎస్‌ఓ బాలసుందరి

దివ్యాంగ మహిళలకు రిజర్వేషన్ నాలుగు శాతానికి పెంచారు..

◆ చిక్కడపల్లి: దివ్యాంగుల మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వారికి ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. త్యాగరాయ గానసభలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక అధ్యక్షులు కొల్లి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో దివ్యాంగ మహిళాలకు సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొని వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దివ్యాంగ మహిళలకు ప్రధాని మోదీ నాలుగు శాతానికి రిజర్వేషన్ పెంచారని గుర్తు చేశారు. వారికి ఉపాధి రంగాల్లో అధిక నిధులు కేటాయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపౌర సంబంధాల మాజీ అధికారి బాలసుందరి, విజయలక్ష్మి, శైలజ, పుష్పరాణి సుబ్బారావు, గోపాలకృష్ణమూర్తి, సురేష్‌బాబు, సుబ్బారావు, సాంబశివరావు, అఖిలేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల రుణం తీర్చుకుంటా..



నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నేతలు

సాక్షి,సిటీబ్యూరో: నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన పింగిలి శ్రీపాల్‌రెడ్డిని ఆదివారం నారాయణగూడలోని పీఆర్‌టీయూ కార్యాలయంలో ఘనంగా సన్మాంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ... తనను గెలిపించిన ఉపాధ్యాయుల రుణం తీర్చుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా శాఖ ప్రధానకార్యదర్శి బి.మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు మహిళల మంగళ సూత్రాలు చోరీ

కాచిగూడ: రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మహిళల మంగళ సూత్రాలు చోరీకి గురైన ఘటనలపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... బెంగళూర్‌కు చెందిన హరిక ఆదివారం యెలహంక నుంచి కాచిగూడకు కుటుంబ సభ్యులతో కలిసి వస్తుంది. రైలు మనోపాడ్ స్టేషన్ వద్ద ఉండగా గుర్తు తెలియని వ్యక్తి కిటికి నుంచి మెడలోని నాలుగు తులాల మంగళసూత్రం పుస్తెలతాడును లాక్కుని పారిపోయాడు. మరో ఘనటలో నగరంలోని కొండాపూర్‌కు చెందిన తనూజ భర్త దినేష్‌తో కలిసి ఆదివారం తిరుపతి నుంచి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలులో కాచిగూడకు వస్తుంది. రైలు మనోపాడు స్టేషన్ వద్ద ఉండగా మెడలోని రెండు తులాల మంగళసూత్రం పుస్తెలతాడును కిటికి నుంచి గుర్తుతెలియని వ్యక్తి లాక్కుని పారిపోయాడు. సోమవారం బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి మహబూబ్‌నగర్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

సామాజిక దృక్పథంతో కవితలు రాయాలి



మృదుల రచించిన మధుకవనం సంపుటిని ఆవిష్కస్తున్న ఆచార్య సి.కాశీం, కోటేశ్వరరావు

చిక్కడపల్లి: మృదుల రచించిన మధుకవనం కవితా సంపుటి ఆవిష్కరణ ఆదివారం రాత్రి త్యాగరాయ గానసభలో జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.కాశీం ముఖ్యఅతిథిగా హాజరై కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంపుటిలో సున్నితత్వం, మానవత్వం పరిమళించే కవితలు ఉన్నాయని అన్నారు. మహిళలకు పరిశీలనా శక్తి ఎక్కువని అది మృదుల కవిత్వంలో స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. సామాజిక దృక్పథంతో కవితలు రాయాలని సూచించారు. సిటీ కాలేజ్ తెలుగు శాఖ అధ్యక్షుడు కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. నల్గొండ మట్టిలోనే కవిత్వం ఉందన్నారు. ఆచార్య మొహమ్మద్ ఆలీ అధ్యక్షత వహించిన కార్యక్రంలో ప్రముఖులు కృష్ణమూర్తి, త్రిపురం భాస్కర్‌రెడ్డి, జయప్రకాష్, అసిరెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరానికి స్పందన



శిబిరంలో ఓ వ్యక్తికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వి.కరుణాకర్

నల్లకుంట: వేసవిలో ప్రజలు చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే వడదెబ్బ నుంచి రక్షణ పొందవచ్చునని హోమియోపతి వైద్యులు డాక్టర్ వి. కరుణాకర్ తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నల్లకుంట ప్రధాన రహదారిలోని ఎస్‌బీఐ సమీపంలోని శ్రీవినాయక హోమియో వేవ్ స్టోర్స్, క్లినిక్‌లో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డా. కరుణాకర్ సుమారు 40మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండ తీవ్రత కారణంగా శరీరంలో తేమ శాతం తగ్గి ఉష్ణోగ్రతలు పెరుగుతుందన్నారు. దీని ప్రభావం మెదడుపై పడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఉదయం 9.30గంటల లోపు, సాయంత్రం 5గంటల తర్వాతనే బయటకు రావాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లాల్సి వస్తే తలకు టోపీ ధరించి, తాగేందుకు వెంట నీళ్ల బాటిల్ తీసుకెళ్లాలన్నారు. ఈ శిబిరంలో వినాయక హోమియో మెడికల్ స్టోర్స్ ఎండీ నాగేందర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు 10 శాతం నిధులు కేటాయించాలి

ఈపీడీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్‌సీహెచ్ రంగయ్య



కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ఈనెల 12వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు బడ్జెట్‌లో కనీసం 10శాతం నిధులు కేటాయించాలని ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఈపీడీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్‌సీహెచ్ రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నారాయణగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నిధుల వినియోగానికి ఒక ప్రత్యేక గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమతుల్యత కోల్పోవడం వల్ల అనేక ప్రకృతి విపత్తులు మానవజాతిని కుదిపేస్తున్నాయని అన్నారు.

పర్యావరణ పరిరక్షణకు నిధులు కేటాయించడం కనీస ధర్మం

◆ భారీ వర్షాపాతం, ఆకస్మిక వడగండ్లు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అరణ్య సంహారం, కాలుష్యం, వంటి సమస్యలు పెరిగిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. విభిన్న రంగాల నుంచి ప్రకృతికి నష్టం జరుగుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి గ్రీన్ కార్పొరేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం మాత్రమే కాకుండా ఆ నిధులను సమర్థవంతంగా వినియోగించేందుకు గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వంగా పదే పదే చెబుతున్న ప్రభుత్వం ప్రజా భవిష్యత్‌ను మనుగడలో కీలకమైన పర్యావరణ పరిరక్షణకు నిధులు కేటాయించడం కనీస ధర్మమని అన్నారు.

పద్మశాలీలకు రాజకీయ చైతన్యం అవసరం

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ: ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న పద్మశాలి సామాజికవర్గం వ్యాపార వ్యవహారాల్లో, ఉద్యోగాల్లో వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్నా రాజకీయ చైతన్యం లేకపోవడంతో రాజ్యాధికారంలో వెనుకబడిపోతున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పద్మశాలి అన్నారు. పద్మశాలి మహాసభల సందర్భంగా ఆదివారం నారాయణగూడలోని పద్మశాలి భవన్ నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సభావేదిక వరకు అఖిల భారత పద్మశాలి మహాసభ జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. – ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ.. తెలంగాణలో జనాభాలో అధిక సంఖ్యలో ఉన్నా.. 20 నియోజకవర్గాలకు పైగా విస్తరించి ఉన్నా.. 10 నియోజకవర్గాల్లో గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్నా నేడు ఒక్క పద్మశాలి ఎమ్మెల్యే కూడా లేని పరిస్థితి నెలకొందన్నారు. పద్మశాలీలు రాజకీయాలకు అతీతంగా ఉండి మన నేతలను మనం అసెంబ్లీకి, పార్లమెంట్‌కు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పద్మశాలీలు ఎక్కడ ఉన్నా ఏ వ్యాపారంలో ఉన్నా రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేసిన రోజే పద్మశాలీల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఆ దిశగా పద్మశాలీలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వనం దుశ్యంతల, ఇంజనీర్స్ విభాగం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పుట్ట పాండురంగయ్య, తెలంగాణ ప్రాంత మహిళా అధ్యక్షురాలు గుంటక రూప సదాశివ్, గ్రేటర్ మహిళా అధ్యక్షురాలు పోరండ్ల శారద తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి మహిళల భారీ బైక్ ర్యాలీ

◆ పద్మశాలి మహాసభల సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొమ్మ ప్రవల్లిక ఆధ్వర్యంలో ఆదివారం నారాయణగూడ పద్మశాలి భవన్ నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు మహిళలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు వనం దుశ్యంతల, గుర్రం వర్ణలీల, చిలువేరు సునిత, చిలుకూరి మాధవి, గుత్తి పూర్ణిమ, కందగట్ల చేతన, పొట్టపత్తిని అరుణ, ఐటిపాముల స్రవంతి, వాణి, రాపోలు హేమలత, ఈడెం సంతోషి, కందగట్ల దుర్గా, కృష్ణ సంతోషి, కర్నాటి మాధవి, పాచికంటి అశ్విని, తదితరులు పాల్గొన్నారు.







నారాయణగూడ పద్మశాలి భవన్ నుంచి ప్రారంభించిన పద్మశాలి మహిళల బైక్ ర్యాలీ